# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** 2019, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో పాకిస్థాన్ సెనేట్ సమావేశానికి సారథ్యం వహించిన పాకిస్థాన్ తొలి హిందూ మహిళా సెనేటర్‌ను గుర్తించండి.

ఎ) కృష్ణకుమారి కోహ్లి బి) ప్రసన్నరాణి శర్మ సి) వినోదినీ భాగ్లే డి) ప్రశాంతి కిరణ్

**2.** ఇటీవల ఏ దేశంలో వరుసగా రెండు త్రైమాసికాల్లో ప్రతికూల వృద్ధిరేటు నమోదు కావడం వల్ల ఆ దేశం దశాబ్ద కాలం తర్వాత ఆర్థిక మాంద్యంలోకి పడిపోయింది?

ఎ) దక్షిణాఫ్రికా బి) ఇంగ్లండ్ సి) ఈజిప్ట్ డి) టర్కీ

**3.** 'జేఎఫ్ - 17 థండర్' యుద్ధ విమానం నుంచి విస్తృత శ్రేణి 'స్మార్ట్ వెపన్'ను విజయవంతంగా పరీక్షించినట్లు ఇటీవల ఏ దేశం ప్రకటించింది.

ఎ) ఉత్తర కొరియా బి) పాకిస్థాన్ సి) ఇజ్రాయెల్ డి) ఇరాన్

**4.** కింది అంతర్జాతీయ రేటింగ్ సంస్థల్లో మన దేశానికి చెందింది ఏది?

ఎ) మూడీస్ ఇన్వెస్టర్ సర్వీసెస్ బి) క్రిసిల్ రేటింగ్స్

సి) స్టాండర్డ్ అండ్ పూర్స్ డి) ఫిచ్ రేటింగ్స్

**5.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ జైష్ ఏ మహ్మద్ అధినేత మసూద్ అజహర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని భారత్ చేస్తున్న ప్రయత్నాలకు చైనా మరోసారి అడ్డు తగిలింది.

2) ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన చైనా 2019, మార్చి 13న తన వీటో అధికారాన్ని ఉపయోగించి ఈ ప్రతిపాదనకు సాంకేతికంగా అడ్డు తగిలింది.

3) మసూద్ అజహర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని ఐరాసలో ఇలాంటి ప్రయత్నాలు చేయడం పదేళ్ల కాలంలో ఇది నాలుగోసారి. 2009, 2016, 2017 లోనూ చైనా దీన్ని అడ్డుకుంది.

4) జైష్ ఏ మహ్మద్ సంస్థ పుల్వామాలో భారత సైనికులపై దాడికి పాల్పడిన క్రమంలో ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాలు 2019, ఫిబ్రవరి 27న మసూద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలన్న ప్రతిపాదనను తెరపైకి తెచ్చాయి.

ఎ) 1 మాత్రమే బి) 1, 2 మాత్రమే సి) 1, 2, 3 మాత్రమే డి) అన్నీ

**6.** కింది అంశాల్లో సరైంది ఏది?

1) ప్రపంచ మూత్ర పిండ దినోత్సవాన్ని ఏటా మార్చి రెండో గురువారం నిర్వహిస్తారు.

2) 2019 ప్రపంచ కిడ్నీ దినోత్సవ థీమ్ 'కిడ్నీ హెల్త్ ఫర్ ఎవ్రీ వన్ ఎవ్రీ వేర్'

ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) ఏదీ సరికాదు డి) రెండూ సరైనవే

**సమాధానాలు: 1-ఎ; 2-డి; 3-బి; 4-బి; 5-డి; 6-డి.**

## జాతీయం

**1.** జనరిక్ మందుల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ రోజును 'జన ఔషధ దివస్'గా నిర్వహిస్తోంది?

ఎ) మార్చి 7 బి) మార్చి 11 సి) మార్చి 15 డి) మార్చి 19

2. 'ఆపరేషన్ గ్రీన్స్' పథకంలో భాగంగా పండ్లు, కూరగాయలు సాగుచేసే రైతుల అభివృద్ధికి కేంద్రం ప్రకటించిన 'టాప్' పథకంలో మూడు కూరగాయ పంటల ఏకీకృత అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించారు. ఆ మూడు పంటల్లో లేని పంట ఏది?

ఎ) బంగాళ దుంప బి) ఉల్లిపాయ సి) బెండకాయ డి) టమోటా

3. ప్రాంతీయ వైమానిక కనెక్టివిటీని పెంచడంలో భాగంగా ప్రస్తుతం సేవలను అందించకుండా ఉన్న విమానాశ్రయాల పునరుద్ధరణతో పాటు అభివృద్ధికి ఇటీవల కేంద్రం ఎంత మొత్తం ప్రకటించింది?

ఎ) రూ. 1,500 కోట్లు బి) రూ. 2,500 కోట్లు

సి) రూ. 3,500 కోట్లు డి) రూ. 4,500 కోట్లు

4. నేషనల్ డిజిటల్ కమ్యూనికేషన్స్ పాలసీ (ఎన్‌డీసీపీ) 2018 ప్రకారం ఏ సంవత్సరం నాటికి దేశంలో 100 శాతం బ్రాడ్ బ్యాండ్ కవరేజీని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

ఎ) 2020 బి) 2022 సి) 2025 డి) 2030

5. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) కేంద్రం తొలిసారిగా రూ. 20 నాణేలను ఆవిష్కరించింది. 2019, మార్చి 7న దిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీలు ఈ నాణెం నమూనాలను ఆవిష్కరించారు.

2) 12 కోణాల బహుభుజ ఆకృతిలో ఉండే రూ. 20 నాణెంపై ధాన్యపు గింజలు ముద్రించి ఉంటాయి. దేశీయంగా వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా దీన్ని రూపొందించారు.

3) రూ. 20 నాణెంతో పాటు రూ. 1, రూ. 2, రూ. 5, రూ. 10 నాణేల్లో కూడా కొత్త సిరీస్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

4) రూ. 20 నాణెం బరువు సుమారు 8.54 గ్రాములు, వ్యాసం 27 మిల్లీ మీటర్లు ఉంటుంది. రూ. 10, 5, 2, 1 నాణేల బరువులు వరుసగా 7.74, 6.74, 4.07, 3.09 గ్రాములు ఉండగా, వ్యాసాలు వరుసగా 27, 25, 23, 20 మి.మీ. గా ఉన్నాయి.

ఎ) 1, 2 మాత్రమే బి) 1, 2, 3 మాత్రమే

సి) 1 మాత్రమే డి) అన్నీ

6. దండి ఉప్పు సత్యాగ్రహానికి 2019, మార్చి 12 నాటికి ఎన్నేళ్లు పూర్తయ్యాయి?

ఎ) 83 ఏళ్లు బి) 85 ఏళ్లు సి) 87 ఏళ్లు డి) 89 ఏళ్లు

7. ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

ఎ) ఎంఆర్ కుమార్ బి) విపిన్ ఆనంద్

సి) టీసీ సుశీల్‌కుమార్ డి) వీకే శర్మ

**సమాధానాలు: 1-ఎ; 2-సి; 3-డి; 4-బి; 5-డి; 6-డి; 7-ఎ.**

## రాష్ట్రీయం

1. వచ్చే మూడేళ్లలో దేశవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థినులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథమెటిక్స్ (ఎస్‌టీఈఎం - స్టెమ్) సంబంధిత నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో భాగంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, రాష్ట్ర ప్రభుత్వాలతో ఏ సంస్థ ఒప్పందాలు కుదుర్చుకుంది?

ఎ) ఐబీఎం బి) మైక్రోసాఫ్ట్ సి) టీసీఎస్ డి) ఇంటెల్

2. తెలంగాణలోనే తొలిసారిగా ఖైదీల సంస్కరణలో భాగంగా ఇటీవల ఏ జైలులో అంతర్గత రేడియో సేవలను ప్రారంభించారు?

ఎ) చంచల్‌గూడ బి) వరంగల్

సి) చర్లపల్లి డి) పైమూడూ

**3.** కింది తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల్లో నిర్దేశిత ఆయకట్టు ప్రకారం పెద్ద ప్రాజెక్టు నుంచి చిన్న ప్రాజెక్టు వరకు సరైన వరుసక్రమంలో ఉన్న వాటిని గుర్తించండి.

ఎ) కాళేశ్వరం, సీతారామ లిఫ్ట్, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్, దేవాదుల, కల్వకుర్తి లిఫ్ట్

బి) కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, దేవాదుల, కల్వకుర్తి లిఫ్ట్

సి) కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్, దేవాదుల, సీతారామ లిఫ్ట్, కల్వకుర్తి లిఫ్ట్

డి) కాళేశ్వరం, సీతారామ లిఫ్ట్, కల్వకుర్తి లిఫ్ట్, దేవాదుల, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్,

**4.** ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేసిన 2019 యంగ్ గ్లోబల్ లీడర్ల జాబితాలో చోటు పొందిన ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎవరు? (ప్రపంచవ్యాప్తంగా 127 మందిని యంగ్ గ్లోబల్ లీడర్లుగా ఎంపికచేయగా దక్షిణాసియా నుంచి 12 మందికి జాబితాలో చోటు దక్కింది.)

1) నారా లోకేష్

2) భూమా అఖిలప్రియ

3) దేవినేని ఉమా మహేశ్వరరావు

ఎ) 1 మాత్రమే　　బి) 1, 2 మాత్రమే　　సి) 1, 3 మాత్రమే　　డి) పైముగ్గురూ

**5.** సీజన్ టికెట్ల ద్వారా రైళ్లలో ప్రయాణించే దూరాన్ని దక్షిణమధ్య రైల్వే ఇటీవల 150 కి.మీ. నుంచి ఎంతకు పెంచింది?

ఎ) 155 కి.మీ.　　బి) 160 కి.మీ.　　సి) 165 కి.మీ.　　డి) 170 కి.మీ.

**సమాధానాలు: 1–ఎ; 2–ఎ; 3–బి; 4–ఎ; 5–బి.**

## ఇతరాలు

**1.** మాన్‌స్టర్ ఇండియా సంస్థ తాజా సర్వే ప్రకారం భారత్‌లో పురుషుల కంటే మహిళా ఉద్యోగుల వేతనాలు సగటున ఎంత శాతం తక్కువగా ఉంటున్నాయి?

ఎ) 13%　　బి) 15%　　సి) 17%　　డి) 19%

**2.** 2018, అక్టోబరు 1 నుంచి 2019, సెప్టెంబరు 30 వరకు అమలులో ఉండేలా ఇటీవల బీసీసీఐ ప్రకటించిన ఏ + గ్రేడ్ కాంట్రాక్ట్‌లో ముగ్గురు క్రికెటర్లు చోటు పొందారు. ఈ ముగ్గురిలో లేని క్రికెటర్‌ను గుర్తించండి (ఏ+ గ్రేడ్‌లో ఉన్న ఈ ముగ్గురు క్రికెటర్లు ఏడాదికి రూ.7 కోట్లు పొందుతారు)

ఎ) విరాట్ కోహ్లి　　బి) శిఖర్ ధావన్　　సి) రోహిత్ శర్మ　　డి) జస్‌ప్రీత్ బుమ్రా

**3.** ప్రపంచవ్యాప్తంగా అందరికీ సుపరిచితమైన బార్బీ డాల్‌కు 2019, మార్చి 9 నాటికి ఎన్నేళ్లు పూర్తయ్యాయి? (న్యూయార్క్ టాయ్ ఫెయిర్‌లో దీన్ని తొలిసారిగా ఆవిష్కరించారు)

ఎ) 30　　బి) 40　　సి) 50　　డి) 60

**4.** ప్రసార భారతి ఇటీవల కొత్తగా ఎన్ని రాష్ట్రాల్లో దూరదర్శన్ ఛానళ్లను అందుబాటులోకి తెచ్చింది?

ఎ) 11　　బి) 12　　సి) 13　　డి) 14

**5.** ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఇటీవల ఏ దేశ పర్యాటనలో భాగంగా ఆదేశ అధ్యక్షుడు కార్లోస్ అల్వారాడో క్వీసాడాతో సమావేశమయ్యారు?

ఎ) పరాగ్వే　　బి) ఫిన్లాండ్　　సి) కోస్టారికా　　డి) చిలీ

**6.** సుప్రీంకోర్ట్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

ఎ) జస్టిస్ ఎస్.ఎ.బాబ్డే　　బి) జస్టిస్ అరుణ్ మిశ్రా

సి) జస్టిస్ ఎన్.వి. రమణ　　డి) జస్టిస్ ఆర్. ఎఫ్. నారీమన్

**7.** ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2019 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన పురుష, మహిళా విజేతలను గుర్తించండి.

ఎ) కెంటో మొమొటా (జపాన్), చెన్ యుఫీ (చైనా)

బి) విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్), తైజుయింగ్ (చైనీస్‌తైపీ)

సి) లీ చాంగ్ వీ (మలేషియా), నోజోమి ఒకుహర (జపాన్)

డి) చెన్ లాంగ్ (చైనా), కరోలినా మరిన్ (స్పెయిన్)

**8.** ప్రముఖ నటుడు కమల్‌హాసన్ ఏర్పాటుచేసిన మక్కళ్‌నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీకి ఇటీవల ఎలక్షన్ కమిషన్ దేన్ని ఎన్నికల గుర్తుగా కేటాయించింది?

ఎ) పెన్సిల్ బాక్స్ బి) బ్యాటరీ టార్చ్ సి) బీడ్ నెక్లెస్ డి) గ్రామ్‌ఫోన్

**9.** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఫ్లెక్సీలు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగంపై ఏ రాష్ట్ర హైకోర్టు ఇటీవల నిషేధం విధించింది?

ఎ) గుజరాత్ బి) ఉత్తరాఖండ్ సి) కేరళ డి) కర్ణాటక

**సమాధానాలు:** 1–డి; 2–బి; 3–డి; 4–ఎ; 5–సి; 6–సి; 7–ఎ; 8–బి; 9–సి.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**